ప్రకాశం జిల్లా తేది:21.10.2025

**ప్రకాశం జిల్లాలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహణ**

**పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించిన మంత్రి గారు, జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు**

**పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాం: రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ డాక్టర్ శ్రీ డోలా వీరాంజనేయులు గారు**

**నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ పోలీసులు అందించే సేవలు ఎంతో విలువైనవని: జిల్లా కలెక్టర్ శ్రీ రాజబాబు., IAS గారు**

**దేశ భద్రత, ప్రజా రక్షణలో పోలీసుల అంకితభావం, త్యాగం అమర స్మృతిగా నిలుస్తుంది... నిత్య స్ఫూర్తిదాయకం:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు.,ఐపీఎస్ గారు**

అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద గౌరవ రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయం & గ్రామ వాలంటీర్ శాఖా మంత్రివర్యులు శ్రీ డాక్టర్ శ్రీ డోలా వీరాంజనేయులు గారు, జిల్లా కలెక్టర్ శ్రీ రాజబాబు.,IAS గారు, ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారు, ప్రజాప్రతినిధులు మరియు పోలీసు అధికారులు ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. అయినప్పటికీ మంత్రి గారు,జిల్లా కలెక్టర్ గారు, జిల్లా ఎస్పీ గారు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అమరవీరులకు నివాళులు అర్పించారు.

పోలీసు అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుటుంబాలకు దూరంగా విధుల నిర్వహణలో పోలీసు, ఇతర భద్రతా సిబ్బంది చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. విధుల నిర్వహణలో జిల్లాలో గత ఏడాది 13 మంది పోలీసు సిబ్బంది అమరులు అయినట్లు తెలిపారు. ఆర్థికంగానూ, మానవతా దృక్పథంతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని మంత్రి పునరుద్ఘాటించారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ అమరులైన వారి స్ఫూర్తిని భావితరాల సిబ్బంది కూడా కొనసాగించాలని మంత్రి పిలుపునిచ్చారు.

దేశభద్రతలో, శాంతిభద్రతల పరిరక్షణలో నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న పోలీస్ సిబ్బంది మన అందరికీ గర్వకారణమని జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు ఐఏఎస్ గారు అన్నారు. దేనికోసం పోలీసు సిబ్బంది తమ ప్రాణాలు త్యాగం చేశారో ఆ త్యాగం వెనుక ఉన్న ఉద్దేశాన్ని, నిస్వార్థ లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ మరింత స్ఫూర్తిదాయకంగా ముందుకు తీసుకువెళుతూ అమరవీరుల సమస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా మారుతున్న పరిస్థితుల్లో దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలోనూ, విపత్తులలో సహాయక చర్యలు చేపట్టడంలోనూ పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని కలెక్టర్ గారు అన్నారు. ఎలాంటి వాతావరణ పరిస్థితులనైనా ఎదుర్కొంటూ ప్రజా రక్షణే మహా ధ్యేయంగా విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది చూపుతున్న చిత్తశుద్ధి మనందరికీ ఆదర్శమని కలెక్టర్ కొనియాడారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా  జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భముగా అందరికీ నమస్సుమాంజలులు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై, విధినిర్వహణలో అశువులు బాసిన, అమర పోలీసు సోదరులకు భాష్పాంజలి ఘటిస్తూ యావద్భారత దేశం ఈ రోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నదని, *1959* వ సంవత్సరము అక్టోబరు *21*వ తేదిన జమ్మూ కాశ్మీర్ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో సముద్రమట్టానికి ఐదు కిలోమీటర్ల ఎత్తున గల దేశ సరిహద్దు అయిన లడక్ లోని హాట్ స్ప్రింగ్ ప్రాంతములో భారత దేశం పై చైనా దురాక్రమణకు పాల్పడినదని, రక్తాన్ని గడ్డకట్టించే చలిలో దేశరక్షణ కోసం కాపల డ్యూటీ లో వుండి అకస్మాత్తుగా దొంగదెబ్బ తీసిన చైనా ముష్కర సైనికులతో వీరోచిత పోరాటము చేసి *10* మంది జవాన్లు అశువులు బాసారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరము అక్టోబరు *21* న "పోలీసు అమర వీరుల సంస్మరణ దినం" జరుపుకుంటున్నామని, ఇటీవలే భారత ప్రభుత్వము అక్టోబరు *21*వ తేదీని "నేషనల్ పోలీస్ డే" గా ప్రకటించిందని తెలిపారు.

మన దేశ రక్షణ కొరకై సరిహద్దుల్లో, అహర్నిశలు విధినిర్వహణ చేస్తున్న మిలటరీ జవానులు వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి శత్రువులతో వీరోచితంగా పోరాడుతూ వున్నారని, అదే విధంగా మన సమాజ రక్షణ కొరకు శాంతి భద్రత పరిరక్షణలో మన పోలీసు సోదరులు విధినిర్వహణ చేస్తూ ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం, ఫ్యాక్షనిజం వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు ఘోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో పోరాడుతూ సమసమాజ నిర్మాణానికి కంకణబద్ధులై అమరులౌతున్నారన్నారు.  వారి యొక్క త్యాగనిరతి నిత్య  స్ఫూర్తిదాయకమని, విధినిర్వహణలో భాగంగా పోలీసు శాఖలో పనిచేసే మనందరికి ఉత్తేజాన్ని ఇవ్వాలని, వారు భౌతికంగా మృతి చెందినా, మన హృదయల్లో చిరస్మరణీయులుగా వున్నారని తెలియజేస్తూ ఈ రోజు "నేషనల్ పోలీస్ డే" గా జరుపు కుంటూ వారి బలి దానానికి "సెల్యూట్" చేద్దామన్నారు.

ప్రతి పేరు వెనుక ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు ఉంటుంది. ఆ కుటుంటాల త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోలేము. త్యాగం అనేది రెండు రకాలు ఒకటి కనిపించే త్యాగం అంటే ప్రాణాలను కోల్పోవడం, మరొకటి కనిపించని త్యాగం అంటే వారి కుటుంబాలు అనుభవించే మానసిక వేదన. ఒక వీరుడు చనిపోయినప్పుడు అతని

కుటుంటం జీవితాంతం ఆ భాధను మోస్తుంది. ఈ రోజు వారి కుటుంబ సభ్యులకు మన కృతజ్ఞత చెప్పడానికి ఒక సందర్భం. వారి పిల్లలకు మనం భవిష్యత్తును అందించాలి. వారి త్యాగాలను మనం మన పిల్లలకు భోదించాలి.

ఈ రోజు మనం నిలబడింది వారి ధైర్యం పునాదుల మీదే. మనం ఆస్వాదిస్తున్న శాంతి, అభివృద్ధి — వారి త్యాగాల ఫలమని, అందుకే ప్రతి పౌరుడు ఈ త్యాగాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలి. ఈ స్మృతులు ఒకరోజు నివాళిగా మిగలకుండా, మన గుండెల్లో సజీవంగా ఉండాలి. వారి స్ఫూర్తి మనలో ధైర్యం, నిస్వార్థ సేవ, దేశభక్తి విలువలను నింపాలి. ఈ సంస్మరణ దినోత్సవం గతం గురించే కాదని, భవిష్యత్తుకు మార్గదర్శకం కూడా.

సమాజ శాంతి భద్రతలను కాపాడే పోలీసుల బాధ్యత క్లిష్టం. మనదేశంలో ఈ సంవత్సరము శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై, విధినిర్వహణలో 191 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారు. అలాగే ఈ సంవత్సరం ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు చెందిన 2ASI లు, 5-HCలు, 6-PC లు, మొత్తం 13 మంది పోలీసులు విధి నిర్వహణ లో ప్రాణాలు కోల్పోవడం జరిగింది.అమరులైన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అమరుల క్రమశిక్షణ, ఆశయాలను మనమందరం ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు.

గతంలో ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు 1.కీర్తిశేషులు శ్రీ అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ ఐ.పీ.ఎస్., గారు 2.కీర్తిశేషులు శ్రీ లేళ్ళ శంకర్ జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్ 3.కీర్తిశేషులు శ్రీ మోటా ఆంజనేయులు జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్ 4.కీర్తిశేషులు కె.వి ప్రశాంతరావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 5.కీర్తిశేషులు శ్రీ చప్పిడి వెంకట రత్నం ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్ 6.కీర్తిశేషులు శ్రీ ఎస్ కె మహమ్మద్ రఫీ కానిస్టేబుల్ 7.కీర్తిశేషులు శ్రీ ఈ.పవన్ కుమార్ కానిస్టేబుల్ లను త్యాగాలను ఎస్పీ గారు కొనియాడారు.

ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు కుటుంబ సభ్యులతో మంత్రి గారు మాట్లాడి వారికి బహుమతులు అందజేశారు.

ఈ సంవత్సరం దేశ వ్యాప్తముగా ప్రాణాలను కోల్పోయిన 191 మంది పోలీస్ బలగాల సిబ్బంది యొక్క పేర్లులను అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ.నాగేశ్వర రావు గారు ఈ కార్యక్రమములో చదివి విన్పించి శ్రద్ధాంజలి ఘటించినారు.

ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు యంయల్ఏ శ్రీ.బి.ఎన్.విజయకుమార్ గారు, కనిగిరి యంయల్ఏ శ్రీ.ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి గారు, ఒంగోలు మేయర్ శ్రీమతి గంగాడ సుజాత గారు, పి.డి.సి.సి. బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, మాల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ.పి. విజయ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ.ఎన్.లక్ష్మానాయక్, ఉప రవాణా శాఖ కమిషనర్ శ్రీమతి అర్.సుశీల, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ క్లినిక్ డాక్టర్ భానుమతి, సీఐలు, RIలు ఎస్సైలు,అమర వీరుల కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.






అమర్
జవాన్









